# PRESS BRIEF

**(English & Telugu Versions)**

सत्यमेव जयते

# Report of the Comptroller and Auditor General of India on Revenue Sector

लोकहितार्थ सत्यनिष्ठा

**Dedicated to Truth in Public Interest**

సత్యమేవ జయతే

## Government of Andhra Pradesh

***Report No. 1 of 2020***

# PRESS BRIEF

The total revenue receipts of the State for the year 2017-18 amounted to ₹ 1,05,062 crore. Of this, Tax Revenue (₹ 49,486 crore) and Non-Tax Revenue (₹ 3,814 crore) accounted for 51*per cent* of the total revenue receipts of the State. The remaining 49 *per cent* was received from Government of India as State's share of divisible Union Taxes (₹ 29,001 crore) and Grants-in-Aid (₹ 22,761 crore).

The Report contains 20 paragraphs involving ₹ 213.17 crore noticed during test check of units of Commercial Taxes, Prohibition and Excise, Transport, Land Revenue, Registration and Stamps other departments. **The Report includes three Detailed Compliance Audits on (i) "Functioning of Registration and Stamps Department" (ii) "Operation of Check Posts of Transport Department" and (iii) "Functioning of Endowments Department in management of temples and temple Lands".**

Some of the significant Audit findings are mentioned below:

## II VALUE ADDED TAX, CENTRAL SALES TAX AND GOODS AND SERVICES TAX

- Under declaration of turnover of ₹ 86.74 crore resulted in short levy of tax of ₹ 7.28 crore in eight offices.

**(Paragraph 2.4.1.1)**

- Application of incorrect rates of tax resulted in under declaration of tax of ₹ 1.24 crore involving four dealers in one office.

**(Paragraph 2.4.1.2)**

- In 10 offices involving 11 dealers, tax of ₹ 3.97 crore was short levied due to incorrect determination of taxable turnover.

**(Paragraph 2.4.2)**

- Incorrect exemption of sales turnover of ₹ 26.21 crore of textiles and fabrics in six Offices had resulted in non-levy of tax of ₹ 1.31 crore.

**(Paragraph 2.4.3)**

- Assessing Authorities in nine offices did not levy interest and penalty on belated payments of tax in 26 cases that amounted to ₹ 2.48 crore.

**(Paragraph 2.4.4)**

- Tax of ₹ 8.61 crore was not/short levied due to incorrect determination of taxable turnover under Works Contracts in six offices involving seven cases.

**(Paragraph 2.5.1)**

**Detailed study on transition from VAT to GST was conducted and following deficiencies were noticed**

- Excess claim of transitional credit of ₹ 14.57 crore was made by 113 dealers in five offices.

**(Paragraph 2.10.8.4)**

- Transitional claim of ₹ 1.41 crore was erroneously allowed to three dealers though CST assessments were not completed and declaration Forms for claiming concession / exemptions were not filed.

**(Paragraph 2.10.8.4)**

- Department sanctioned the refund claim of ₹ 50.49 crore to a dealer without verifying ITC eligibility for which penalty of ₹ 50.49 crore equivalent to tax was not levied.

**(Paragraph 2.10.8.7)**

## III STATE EXCISE DUTIES

- In two offices of Prohibition and Excise Superintendents, annual licence fee for seven liquor shops was fixed at lower rates without considering the merger of the villages into nearby Municipality / Municipal Corporation. This resulted in short levy of licence fee of ₹ 2.01 crore.

**(Paragraph 3.4)**

- Additional licence fee of ₹ 94.11 lakh was not levied on 13 bar licencees though plinth area of Bar premises exceeded 300 Square Metres.

**(Paragraph 3.5)**

## IV STAMP DUTY AND REGISTRATION FEES

**Detailed Compliance Audit on "Functioning of Registration and Stamps Department" disclosed following deficiencies.**

- Due to lack of coordination between Departments of Land Revenue and Registration & Stamps, agricultural rate was adopted in respect of lands which had already been converted to non-agricultural use in nine offices of District Registrars / Sub-Registrars. This had led to undervaluation of properties by ₹ 32.38 crore resulting in short levy of stamp duty and registration fees of ₹ 2.11 crore.

**(Paragraph 4.4.6.1)**

- Audit noticed that conveyance of immovable property valuing ₹ 15.99 crore transferred to another company through merger orders was not registered though compulsorily registerable. Stamp Duty and Registration fee leviable worked out to ₹ 71.95 lakh. Lack of coordination / inbuilt mechanism

to transfer merger / amalgamation cases to Registration & Stamps Department by Registrar of Companies led to non-levy of stamp duty on transfer of ownership.

**(Paragraph 4.4.6.2)**

- Total number of 9,23,830 vehicles were hypothecated to private banks and other financial institutions during the period from April 2015 to January 2017. Lack of coordinated efforts between departments of Transport and Registration & Stamps led to non-levy of stamp duty of ₹ 86.82 crore.

**(Paragraph 4.4.6.3)**

- Registration fee of ₹ 12.62 crore was short levied on account of not considering Pari Passu charge created on agreements of Deposit of Title Deeds.

**(Paragraph 4.4.7)**

- The sale transactions of 192 apartments were intentionally split into sale of undivided share of land and construction agreements after the approval for construction of Apartments. This resulted in short levy of duties amounting to ₹ 2.14 crore in seven offices.

**(Paragraph 4.4.8.1)**

- In 25 offices of District Registrars / Sub-Registrars, properties involved in 160 documents were undervalued by ₹ 102.39 crore, due to application of incorrect market values, adoption of agricultural rates for non-agricultural properties, mention of incorrect location of properties, non-valuation of existing structures, misrepresentation of facts like correct door numbers, boundaries etc. This had resulted in short levy of duties and fees of ₹ 5.09 crore.

**(Paragraph 4.4.9.1)**

- Non-adoption of higher rates applicable to the lands mentioned in boundaries resulted in undervaluation of the properties by ₹ 31.42 crore. Undervaluation had consequently led to short levy of duties of ₹ 2.28 crore in 11 offices of District Registrars / Sub-Registrars.

**(Paragraph 4.4.9.2)**

- In 10 offices of District Registrars / Sub-Registrars, recitals of the documents and the conditions of leases were not properly interpreted by the registering officers for levy of duties. This had resulted in short levy of duties of ₹ 1.90 crore.

**(Paragraph 4.4.10)**

## V TAXES ON VEHICLES

**Detailed Compliance Audit on "Operation of check posts of Transport Department" revealed the following deficiencies:**

- 71,011 transport vehicles registered outside Andhra Pradesh, entered into the State. Of this, a total number of 57,047 were moving in the State without a valid interstate permit. Due to non-availability of the check post at proper place, these vehicles escaped prescribed checks besides loss of revenue of at least ₹ 1.60 crore towards permit fee and tax.

**(Paragraph 5.4.5.3)**

- 1,39,315 (78 *per cent*) offences out of 1,79,278 related to repetition of offence. Levy of ₹ 1000 instead of ₹ 2000 on second and subsequent offences resulted in short collection of compounding fee of ₹ 10.45 crore.

**(Paragraph 5.4.6.1)**

- The transactions at Chinturu check post were done manually and revenue registers prescribed were not maintained properly. Deficiency in collection and remittance of Government revenue to treasury was noticed. On cross verification of revenue collected at Chinturu check post with contiguous State (Telangana) check post at Paloncha for the period 2015-18, ( both check posts are located on same and only highway between Chhattisgarh and AP,) discrepancy of ₹ 3.09 crore was found, in revenue collected at Chinturu check post.

**(Paragraph 5.4.7)**

- In three check posts, the revenue collected was not reconciled during the period between April 2016 and March 2018. Verification of remittances by the Audit with the treasuries revealed that an amount of ₹ 1.49 crore was not traced.

**(Paragraph 5.4.7.1)**

## VI LAND REVENUE

- Advance possession (March, 2015) of 15 acres of land was given to Andhra Pradesh Dairy Development Cooperative Federation Limited. The alienation proposals were not finalised even after three years of handing over possession of the land. Non-finalisation of alienation proposals resulted in non-realisation of ₹ three crore towards cost of land.

**(Paragraph 6.4)**

## VII OTHER TAX AND NON-TAX RECEIPTS

**Detailed Compliance Audit on "Functioning of Endowments Department in management of temples and temple lands":**

- Scrutiny of Demand, Collection and Balance registers in the office of Commissioner of Endowment revealed that an amount of ₹ 298.21 crore was pending realisation from the temples as on 31 March 2018. In six test checked institutions alone, the arrear contributions accumulated to ₹ 72.39 crore.

  **(Paragraph 7.2.6.2(a))**

- Contributions amounting to ₹ 470.98 crore were in arrears towards Endowment Administration Fund (EAF) and Common Good Fund (CGF) from a temple specified under section 65(2) of Endowments Act.

  **(Paragraph 7.2.6.2(b))**

- Incorrect assessment had resulted in underassessment of assessable income of ₹ 285.83 crore and consequent short payment of statutory contributions amounting to ₹ 61.45 crore in five temples.

  **(Paragraph 7.2.6.3)**

- Government of AP created (October 2015) a Trust to propagate and preserve Hindu Dharma. For this purpose, Government directed that two *per cent* of CGF contributions be allocated for Hindu Dharmik activities. An amount of ₹ 10.60 crore was released to Trust during the period 2015-16 to 2017-18 without issuing any guidelines for utilisation of the funds. Expenditure details were not maintained by the Trust and thus, proper fund utilisation could not be monitored.

  **(Paragraph 7.2.7.1)**

- An amount of ₹ 12.41 crore was diverted from CGF for construction of office building, during the period from April 2014 to March 2018 in violation of the provisions of the Act.

  **(Paragraph 7.2.7.2)**

- In eight Institutions, temple funds amounting to ₹ 34.07 crore were utilised for other than intended purposes i.e. establishment of schools / colleges / grant to the private hospitals, fuel expenses of Government Officials etc.

  **(Paragraph 7.2.10.1)**

- An amount of ₹ 2.57 crore was given to other temples on loan basis against the promissory note (between the years 1970 and 2016) by five temples. No efforts were made by these temples to realise the money from the borrowing Institutions, resulting in blocking up of funds by way of interest amounting to ₹ 4.09 crore.

  **(Paragraph 7.2.10.2)**

- Arrears of ₹ 18.48 crore was pending from lease holders of shop licenses and land in 12 temples since 2013-14.

  **(Paragraph 7.2.12.1)**

- Temple land measuring 44.57 acres was allotted and possession was given (between 1973 and 1995) to various Central Government offices without fixing any land compensation. The compensation payable worked out to ₹ 18.58 crore as of March 2016. No amount, however was realised.

**(Paragraph 7.2.13.2)**

# ప్రెస్ బ్రీఫ్

2017-18 సంవత్సరంలో రాష్ట్ర మొత్తం రెవెన్యూ ఆదాయం ₹ 1,05,062 కోట్లుగా ఉంది. ఇందులో, పన్నుల రాబడి (₹ **49,486 కోట్లు**) మరియు పన్నేతర రాబడి (₹ **3,814 కోట్లు**) రాష్ట్ర మొత్తం రెవెన్యూ ఆదాయంలో 51 శాతంగా ఉంది. మిగిలిన 49 శాతం భారత ప్రభుత్వం నుండి విభాజ్య కేంద్ర పన్నులలో వాటా (₹ 29,001 కోట్లు) మరియు గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ (₹ 22,761 కోట్లు) గా అందుకోవడం జరిగింది.

ఈ నివేదికలో వాణిజ్య పన్నులు, మద్యనిషేధం మరియు అబ్కారీ, రవాణా, భూమిశిస్తు, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు, ఇతర శాఖలకు చెందిన యూనిట్ల మచ్చుకు తనిఖీలో గుర్తించిన ₹ 213.17 కోట్ల విలువైన 20 పేరాగ్రాఫులు ఉన్నాయి. **ఈ నివేదికలో (i) "రిజిస్ట్రేషను మరియు స్టాంపుల శాఖ పనితీరు" (ii) "రవాణా శాఖకు చెందిన చెక్‌పోస్టుల నిర్వహణ" (iii) "దేవాలయాలు, దేవాలయ భూముల నిర్వహణలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పనితీరు" లపై మూడు సవివర నియమపాలన తనిఖీలు వున్నాయి.**

కొన్ని ముఖ్యమైన ఆడిట్ ఫలితాలను క్రింది పేర్కొనడమైనది:

**II విలువ ఆధారిత పన్ను, కేంద్ర అమ్మకపు పన్ను మరియు వస్తు సేవల పన్ను**

- ఎనిమిది కార్యాలయాల్లో ₹ 86.74 కోట్ల టర్నోవరును తక్కువగా వెల్లడించడం వలన ₹ 7.28 కోట్ల పన్నును తక్కువగా విధించడమైనది.

**(పేరా 2.4.1.1)**

- ఒక కార్యాలయంలో నాలుగు డీలర్లకు సంబంధించి తప్పు పన్ను రేట్లను వర్తింపచేయటం వలన ₹ 1.24 కోట్ల పన్నును తక్కువగా వెల్లడించడమైనది.

**(పేరా 2.4.1.2)**

- 10 కార్యాలయాల్లో 11 డీలర్లకు సంబంధించి, పన్ను విధించదగ్గ టర్నోవరును తప్పుగా నిర్ధారించడం వలన, ₹ 3.97 కోట్ల పన్నును తక్కువగా వసూలు చేయడమైనది.

**(పేరా 2.4.2)**

- ఆరు కార్యాలయాల్లో ₹ 26.21 కోట్ల జౌళి, నేత వస్త్రాలకు సంబంధించిన విక్రయ టర్నోవరుకు తప్పుగా మినహాయింపునివ్వడం వలన ₹ 1.31 కోట్ల పన్నును విధించలేదు.

**(పేరా 2.4.3)**

- తొమ్మిది కార్యాలయాల్లో, 26 కేసులలో, నిర్ధారణాధికారులు ఆలస్యంగా చెల్లించిన పన్నుపై ₹ 2.48 కోట్ల వడ్డీ మరియు అపరాధ రుసుమును విధించలేదు.

**(పేరా 2.4.4)**

- ఆరు కార్యాలయాల్లో ఏడు కేసులకు సంబంధించిన పనుల కాంట్రాక్టుల క్రింద పన్ను విధించదగ్గ టర్నోవరును తప్పుగా నిర్ధారించడం వలన ₹ 8.61 కోట్ల పన్నును విధించకపోవటం/తక్కువ విధించటం జరిగింది.

(పేరా 2.5.1)

**వ్యాట్ నుండి జీఎస్‌టీకి పరివర్తన పై సవివర పరిశీలన చేసి క్రింది లోపాలను గుర్తించడం జరిగింది.**

- ఐదు కార్యాలయాల్లో 113 డీలర్లు ₹ 14.57 కోట్ల పరివర్తన జమను అధికంగా క్లెయిము చేయడం జరిగింది.

(పేరా 2.10.8.4)

- రాయితీ/మినహాయింపులను క్లెయిము చేయడానికి సీఎస్‌టీ నిర్ధారణలు పూర్తిచేసి డిక్లరేషన్ ఫామ్‌లు దాఖలు చేయనప్పటికీ ముగ్గురు డీలర్లకు ₹ 1.41 కోట్ల పరివర్తన క్లెయిమును తప్పుగా అనుమతించడం జరిగింది.

(పేరా 2.10.8.4)

- ఐటీసీకి గల అర్హతను ధృవపరుచుకోకుండా ఒక డీలరుకు ₹ 50.49 కోట్ల రిఫండ్ క్లెయిమును మంజూరు చేయడం జరిగింది. తప్పుగా ఇచ్చిన రిఫండుకు సమానమైన ₹ 50.49 కోట్లను అపరాధ రుసుముగా విధించలేదు.

(పేరా 2.10.8.7)

## III రాష్ట్ర అబ్కారీ సుంకాలు

- రెండు మద్యనిషేధ మరియు అబ్కారీ సూపరింటెండెంట్ కార్యాలయాల్లో సమీప పురపాలక సంస్థ /నగరపాలక సంస్థల్లోకి గ్రామాల విలీనాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఏడు మద్యం దుకాణాలకు వార్షిక లైసెన్సు రుసుమును తక్కువ రేట్లకు నిర్ణయించటం జరిగింది. దీనివలన, ₹ 2.01 కోట్ల లైసెన్సు రుసుమును తక్కువ విధించడమైనది.

(పేరా 3.4)

- బారు వున్న ఆవరణ పునాది విస్తీర్ణం 300 చదరపు మీటర్లు మించి వున్నా, 13 బారు లైసెన్సుదారులపై ₹ 94.11 లక్షల అదనపు లైసెన్సు రుసుమును విధించలేదు.

(పేరా 3.5)

## IV స్టాంపు సుంకం మరియు రిజిస్ట్రేషను రుసుము

**"రిజిస్ట్రేషను మరియు స్టాంపుల శాఖ నిర్వహణ" పై సవివర నియమపాలన తనిఖీలో క్రింది లోపాలు వెల్లడయ్యాయి.**

- భూమి శిస్తు, రిజిస్ట్రేషను & స్టాంపుల శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వలన తొమ్మిది జిల్లా రిజిస్ట్రార్లు/సబ్-రిజిస్ట్రార్ల కార్యాలయాల్లో వ్యవసాయేతర ప్రయోజనాలకు మునుపే మార్పిడి చేసిన భూమికి వ్యవసాయ రేటును వర్తింపచేయటం జరిగింది. ఫలితంగా, ₹ 32.38 కోట్ల మేర ఆస్తులను అల్పమదింపు చేయడం తద్వారా ₹ 2.11 కోట్ల సుంకాలను తక్కువ విధించడం జరిగింది.

**(పేరా 4.4.6.1)**

- విలీన ఉత్తర్వుల ద్వారా ఇంకొక కంపెనీకి చేసిన ₹ 15.99 కోట్ల విలువైన స్థిరాస్తి బదలాయింపును తప్పనిసరిగా రిజిష్టరు చేయవలసినప్పటికీ రిజిష్టరు చేయలేదని ఆడిట్ గమనించడమైనది. విధించవలసిన స్టాంపు సుంకం, రిజిస్ట్రేషను రుసుముల మొత్తం ₹ 71.95 లక్షలుగా వుంది. విలీన/ అమాల్గమేషన్ కేసులను కంపెనీల రిజిస్ట్రారు నుండి రిజిస్ట్రేషను శాఖకు బదిలీ చేయడానికి సమన్వయం/అంతర్గత వ్యవస్థ లేకపోవడం వలన యాజమాన్య బదిలీపై స్టాంపు సుంకం విధించలేదు.

**(పేరా 4.4.6.2)**

- 2015 ఏప్రిల్ నుండి 2017 జనవరి మధ్యకాలంలో మొత్తం 9,23,830 వాహనాలను ప్రైవేటు బ్యాంకులకు, ఇతర ఆర్థిక సంస్థలకు తనఖా పెట్టడం జరిగింది. రవాణా, రిజిస్ట్రేషను & స్టాంపుల శాఖల మధ్య సమన్వయ పూర్వక ప్రయత్నాలు లేకపోవడం వలన ₹ 86.82 కోట్ల స్టాంపు సుంకం విధించలేదు.

**(పేరా 4.4.6.3)**

- పట్టాపత్రాల జమ ఒప్పందాలపై ఏర్పడిన పారీపస్సు చార్జీని పరిగణనలోకి తీసుకోక పోవడం వలన ₹ 12.62 కోట్ల రిజిస్ట్రేషను రుసుము తక్కువ విధించడం జరిగింది.

**(పేరా 4.4.7)**

- అపార్టుమెంట్ల నిర్మాణానికి అనుమతులు పొందిన తర్వాత 192 అపార్టుమెంట్ల క్రయలావాదేవీలను ఉద్దేశ్యపూర్వకంగా అవిభాజ్యస్థల అమ్మకం మరియు నిర్మాణ ఒప్పందాలుగా విభజించడం జరిగింది. దీనివలన ఏడు కార్యాలయాల్లో ₹ 2.14 కోట్ల మొత్తం సుంకాలను తక్కువ విధించడం జరిగింది.

**(పేరా 4.4.8.1)**

- 25 జిల్లా రిజిస్ట్రార్లు/సబ్-రిజిస్ట్రార్ల కార్యాలయాల్లో తప్పు మార్కెట్ విలువలను వర్తింపచేయడం, వ్యవసాయేతర భూములకు వ్యవసాయ రేట్లను స్వీకరించడం, ఆస్తులువున్న ప్రదేశాన్ని తప్పుగా పేర్కొనడం, ఉన్న కట్టడాల విలువను మదింపు చేయకపోవడం, సరైన డోర్ నెంబర్లు, హద్దులు

వంటి వాస్తవాలను తప్పుగా చూపటం జరిగింది. దీనివలన 160 దస్తావేజుల్లో ఆస్తులను ₹ 102.39 కోట్ల మేర అల్పమదింపు చేయడం తద్వారా ₹ 5.09 కోట్ల సుంకాలు, రుసుములను తక్కువగా విధించడం జరిగింది.

**(పేరా 4.4.9.1)**

- సరిహద్దుల్లో ప్రస్తావించిన భూములకు వర్తించే అధిక రేట్లను స్వీకరించకపోవడం వలన ₹ 31.42 కోట్ల మేర ఆస్తులను అల్పమదింపు చేయటం జరిగింది. పర్యావసానంగా 11 జిల్లా రిజిస్ట్రార్లు/ సబ్-రిజిస్ట్రార్ల కార్యాలయాల్లో ₹ 2.28 కోట్ల సుంకాలను తక్కువ విధించటం జరిగింది.

**(పేరా 4.4.9.2)**

- 10 జిల్లా రిజిస్ట్రార్లు/ సబ్-రిజిస్ట్రార్ల కార్యాలయాల్లో రిజిస్టరు చేయు అధికారులు సుంకాలు విధించడానికి దస్తావేజులలో పేర్కొన్న అంశాలను, లీజు నిబంధనలను సరిగా అన్వయించలేదు. దీనివలన, ₹ 1.90 కోట్ల సుంకాలను తక్కువ విధించటం జరిగింది.

**(పేరా 4.4.10)**

## V వాహనాలపై పన్నులు

**"రవాణా శాఖ చెక్‌పోస్టుల నిర్వహణ" పై సవివర నియమపాలన తనిఖీలో క్రింది లోపాలు వెల్లడయ్యాయి :**

- ఆంధ్రప్రదేశ్ వెలుపల రిజిష్టరయిన 71,011 రవాణా వాహనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఇందులో, మొత్తం 57,047 వాహనాలు చెల్లుబాటయ్యే అంతర్రాష్ట్ర పర్మిట్ లేకుండా రాష్ట్రంలో తిరుగుతున్నాయి. సరైన ప్రదేశంలో చెక్‌పోస్టు లేకపోవడం వలన అధమపక్షం ₹ 1.60 కోట్ల రెవెన్యూను నష్టపోవడమే కాకుండా ఈ వాహనాలకు నిర్దేశిత తనిఖీలను నిర్వహించలేదు.

**(పేరా 5.4.5.3)**

- 1,79,278 నేరాలలో 1,39,315 (78 శాతం) నేరాలు పునరావృతమైన నేరానికి సంబంధించినవి. రెండవ మరియు అటుపిమ్మట నేరాలకు ₹ 2,000 లకు బదులుగా ₹ 1,000 ను విధించడం వలన ₹ 10.45 కోట్ల కాంపౌడింగ్ రుసుము తక్కువగా వసూలు చేయడం జరిగింది.

**(పేరా 5.4.6.1)**

- చింతూరు చెక్‌పోస్టు వద్ద లావాదేవీలను మాన్యువల్‌గా నిర్వహించడం జరిగింది. నిర్దేశించిన రెవెన్యూ రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించలేదు. రెవెన్యూ వసూళ్లు మరియు ఆ మొత్తాలను ట్రెజరీకి జమచేయడంలో లోపాలు కనుగొనడం జరిగింది. 2015-18 మధ్య కాలానికి సంబంధించి చింతూరు

చెక్‌పోస్టు వద్ద వసూలయిన రాబడిని పొల్వంచలో గల ప్రక్కరాష్ట్ర (తెలంగాణ) చెక్‌పోస్టు రాబడితో పరస్పరం పరిశీలించగా (రెండు చెక్‌పోస్టులూ చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ మధ్య గల ఒకే మరియు ఏకైక రహదారి పై వున్నాయి) చింతూరు వద్ద వసూలయిన రాబడిలో ₹3.09 కోట్ల వ్యత్యాసం గుర్తించడమైనది.

**(పేరా 5.4.7)**

- మూడు చెక్‌పోస్టులలో, 2016 ఏప్రిల్, 2018 మార్చి మధ్య కాలంలో వసూలైన రాబడిని ట్రెజరీ జమలతో సరిపోల్చలేదు. చెల్లింపులను ట్రెజరీ జమలతో సరిచూడగ ₹1.49 కోట్లు ట్రెజరీలో జమకాలేదని ఆడిట్ కనుగొన్నది.

**(పేరా 5.4.7.1)**

## VI భూమి శిస్తు

- ఆంధ్రప్రదేశ్ పాడి అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్‌కు 15 ఎకరాల భూమిని ముందస్తుగా స్వాధీనపర్చడం జరిగింది (2015 మార్చి). భూమిని స్వాధీనపరచి మూడేళ్ళు గడచినా అన్యాక్రాంత ప్రతిపాదనలను ఖరారు చేయలేదు. అన్యాక్రాంత ప్రతిపాదనలను ఖరారు చేయకపోవడం వలన మూడు కోట్ల భూమి విలువను వసూలు చేయలేదు.

**(పేరా 6.4)**

## VII ఇతర పన్నులు మరియు పన్నేతర రాబడులు

**"దేవాలయాలు, దేవాలయ భూముల నిర్వహణలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పనితీరు" పై సవివర నియమపాలన తనిఖీ:**

- 2018 మార్చి 31 నాటికి దేవాలయాల నుండి ₹298.21 కోట్ల మొత్తం రావలసి వుందని దేవాదాయ ధర్మాదాయ కమీషనరు కార్యాలయంలోని డిమాండు, వసూలు, మిగులు రిజిష్టర్ల తనిఖీలో వెల్లడైంది. ఆరు మచ్చుకు తనిఖీ చేసిన సంస్థలలోనే ₹72.39 కోట్ల విరాళాల బకాయిలు పేరుకు పోయాయి.

**(పేరా 7.2.6.2 (ఏ))**

- దేవాదాయ ధర్మాదాయ చట్టంలోని సెక్షను 65(2) కింద నిర్దేశించిన ఒక దేవాలయం నుండి దేవాదాయ ధర్మాదాయ పరిపాలనా నిధి(ఈఏఎఫ్), కామన్‌గుడ్ నిధులకు (సీజీఎఫ్) రావలసిన ₹470.98 కోట్ల విరాళాలు బకాయిలో వున్నాయి.

**(పేరా 7.2.6.2 (బి))**

- తప్పు మదింపు చేయటం వలన, ₹285.83 కోట్లు అంచనా ఆదాయాన్ని తక్కువగా మదింపు చేయటం జరిగింది. దీనివలన ఐదు దేవాలయాల్లో ₹61.45 కోట్ల చట్టబద్ధ విరాళాలను తక్కువగా చెల్లించడం జరిగింది.

**(పేరా 7.2.6.3)**

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హిందూ ధర్మ ప్రచారానికీ, సంరక్షణకు ఒక ట్రస్టును ఏర్పాటు చేయడం జరిగింది (**2015** అక్టోబరు). దీనికొరకు, సీజీఎఫ్ విరాళాలలో రెండు శాతం హిందూ ధార్మిక కార్యకలాపాలకు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించింది. **2015-16** నుండి **2017-18** మధ్య కాలంలో నిధుల వినియోగానికి మార్గదర్శకాలను జారీచేయకుండా ₹**10.60** కోట్ల మొత్తాన్ని ట్రస్టుకు విడుదల చేయడం జరిగింది. ట్రస్టు ఖర్చులకు సంబంధించిన వివరాలను నిర్వహించలేదు. ఆ విధంగా, సక్రమంగా నిధులు వినియోగమయ్యేటట్లు పర్యవేక్షణ చేయలేదు.

**(పేరా 7.2.7.1)**

- **2014** ఏప్రిల్ నుండి **2018** మార్చి మధ్య కాలంలో చట్ట నిబంధనలకు విరుద్ధంగా, సీజీఎఫ్ నుండి ₹**12.41** కోట్ల మొత్తాన్ని కార్యాలయ భవన నిర్మాణానికి మళ్ళించడం జరిగింది.

**(పేరా 7.2.7.2)**

- ఎనిమిది సంస్థల్లో ₹**34.07** కోట్ల మొత్తం దేవాలయాల నిధులను ఉద్దేశించినేతర ప్రయోజనాలకు అనగా బడులు/కళాశాలాల ఏర్పాటు/ ప్రైవేటు ఆసుపత్రులకు గ్రాంటు, ప్రభుత్వ అధికారులకు ఇంధన ఖర్చులు వంటి వాటికి ఖర్చు చేయడం జరిగింది.

**(పేరా 7.2.10.1)**

- ఐదు దేవాలయాలు ఋణప్రాతిపదికన ప్రామిసరి నోటుపై ఇతర దేవాలయాలకు ₹**2.57** కోట్ల మొత్తాన్ని యివ్వడం జరిగింది (**1970, 2016** సంవత్సరాల మధ్య). అప్పు తీసుకున్న సంస్థల నుండి సొమ్మును వసూలు చేయడానికి ఈ దేవాలయాలు ఎట్టి ప్రయత్నాలు చేయలేదు. ఫలితంగా, వడ్డీ రూపేణా ₹**4.09** కోట్ల మొత్తం నిధులు చిక్కుకుపోవడం జరిగింది.

**(పేరా 7.2.10.2)**

- **2013-14** నుండి **12** దేవాలయాలలోని దుకాణాలు, లైసెన్సుల లీజుదారుల నుండి ₹**18.48** కోట్ల బకాయిలు రావలసివుంది.

**(పేరా 7.2.12.1)**

- **44.57** ఎకరాల దేవాలయ భూమిని వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు భూపరిహారాన్ని నిర్ణయించకుండా కేటాయించి, స్వాధీనపర్చడం జరిగింది (**1973, 1995**ల మధ్య). **2016** మార్చి నాటికి చెల్లించవలసిన పరిహారం ₹**18.58** కోట్లుగా లెక్కించడమైనది. అయితే, ఎలాంటి మొత్తం వసూలు కాలేదు.

**(పేరా 7.2.13.2)**

©

COMPTROLLER AND AUDITOR GENERAL OF INDIA

www.cag.gov.in

https://ag.ap.nic.in